# స్వాతంత్ర్య పోరాట విప్లవ యోధుడు లజపతిరాయ్

## (28 జనవరి 'లాలా లజపతిరాయ్ జన్మదినం' సందర్భంగా)

భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్రను పోషించిన ప్రముఖుల్లో ఒకరైన లాలా లజపతిరాయ్ బహుముఖ ప్రజ్ఞాశాలి, రచయిత, రాజకీయనాయకుడు, స్వాతంత్ర్య పోరాట విప్లవ యోధుడు. 'పంజాబ్ కేసరీ'గా పిలుచుకునే స్వాతంత్ర్య సేనాని 28 జనవరి 1865న గులాబ్‌దేవి, మున్సీ రాధాకృష్ణ అగర్వాల్ (ఉపాధ్యాయులు) పుణ్యదంపతులకు ఫిరోజ్‌పూర్ జిల్లా దుడికే గ్రామంలో జన్మించారు. లాహోర్ ప్రభుత్వ కళాశాలలో న్యాయ పట్టాను పొంది, స్వామి దయానంద సరస్వతి ప్రేరణతో లాహోర్‌లో 'దయానంద ఆంగ్లో వేదిక్ పాఠశాల' నెలకొల్పారు. హిందూ ధర్మాలను నమ్ముతూ 'ఆర్య సమాజ్' స్థాపించి, జాతీయతా భావనతో హిందూ మహాసభ ఉద్యమంలో పని చేశారు. 1886లో హిస్సార్ నగరానికి మారిన పంజాబ్ కేసరి న్యాయవాద వృత్తి చేపట్టి, భారత జాతీయ కాంగ్రెస్‌లో చురుకైన కార్యకర్తగా పని చేశారు. 1888లో లాహోర్ హైకోర్టులో న్యాయవాదిగా సేవలు అందించారు. 1907లో అదుపులోకి తీసుకున్న బ్రిటీష్ ప్రభుత్వం బర్మాకు తరలించి, తదుపరి విడుదల చేశారు.

### లాల్ బాల్ పాల్ త్రయం:

1914లో న్యాయవాద వృత్తిని త్యాగం చేసి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. 1984లో బ్రిటన్‌లో, రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో (1917 – 1920) అమెరికాలో ఉన్నారు. 1920లో ఇండియాకు తిరిగి వచ్చి గాంధీ చేపట్టిన సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొని, భారత జాతీయ కాంగ్రేస్ అధ్యక్షుడిగా ఎన్నికై, 'సర్వెంట్స్ ఆఫ్ పీపుల్స్ సొసైటీ' అనబడే స్వచ్ఛంద సంస్థను స్థాపించారు. ప్రముఖ దేశభక్తులు 'లాల్ బాల్ పాల్' (లాలా లజపతిరాయ్, బాలగంగాధర తిలక్, బిపిన్ చంద్ర పాల్) త్రయంలో ఒకరైన లాలా లజపతిరాయ్ పంజాబ్ నేషనల్ బ్యాంక్ (1897), లక్ష్మి ఇన్సురెన్స్ కంపెనీ ఎదుగుదలలో చురుకైన పాత్రను నిర్వహించారు. ప్రముఖ రచయితగా 'మై స్టోరీ ఆఫ్ డిపోర్టేషన్(1908), ఆర్య సమాజ్ (1915), ది యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా: ఏ హిందూ ఇంప్రెషన్ (1916), ఇంగ్లాండ్స్ డెబ్ట్ టు ఇండియా (1917), అన్‌హాపీ ఇండియా (1928)' అనే పుస్తకాలు రచించారు.

### సామాజిక చైతన్యశీలి:

హిందూ సమాజంలోని అంటరానితనం, కులవ్యవస్థ, మహిళా వివక్ష వంటి దురాచారాల వ్యతిరేకంగా పోరాడారు. అగ్రవర్ణాలకే పరిమితమైన వేద పఠనాన్ని నిమ్నవర్గాలకు చేరువ చేశారు. 1921 – 23 మధ్య జైలు పాలైన రాయ్, అనంతరం లెజిస్లేటివ్ అసెంబ్లీకి ఎన్నికైనారు. 30 అక్టోబర్ 1928న 'సైమన్ గో బ్యాక్' అంటూ గర్జించిన లజపరిరాయ్ సైమన్ కమిషన్‌ను వ్యతిరేకించి, పోలీసుల లాఠీల దెబ్బలను ఎదుర్కొన్ని తీవ్రంగా గాయపడ్డారు. అనంతరం తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రి పాలైన రాయ్ 17 నవంబర్ 1928న తుది శ్వాస విడిచారు.

లాలా లజపతిరాయ్ మరణానికి ప్రత్యక్ష సాక్షి అయిన భగత్ సింగ్, బ్రిటీష్ పాలకులకు గుణపాఠం నేర్పుతానని ప్రతిన బూనారు. విప్లవ ఉద్యమం ద్వారా వలస పాలనను అంతం చేయాలంటూ ఉడుకు రక్తం చిందించిన త్యాగశీలి లాలా లజపతిరాయ్ జీవనశైలి, దేశభక్తి, అకుంఠిత దీక్ష నేటి యువతకు సన్మార్గాన్ని చూపాలని కోరుకుందాం. లాల్‌కు లాల్ సలాం చేద్దాం.

– డా।। బుర్ర మధుసూదన్ రెడ్డి, 99497 00037

# గంజాయిని తరలిస్తున్న ముగ్గురు నిందితులు అరెస్ట్



ఖమ్మం, జజనవరి 27:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం వన్ టౌన్ సిఐ స్వామి ఆధ్వర్యంలో శనివారం ఉదయం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు రైల్వే స్టేషన్ మార్గంలో ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా బ్యాగులతో ట్రైన్ దిగి ఆటో స్టాండ్ వైపు వస్తుండగా పోలీసులు వారిని పట్టుకొని బ్యాగులు తనిఖీ చేయగా ఎండు గంజాయి వున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారని టౌన్ ఏసీపీ హరికృష్ణ తెలిపారు. అందులోని ఒక వ్యక్తి పేరు నీలం రాజు, తండ్రి సారయ్య, వయస్సు 23సం.లు హోటల్ వర్కర్, అడ్రస్ మామిళ్ళవాడ కాలనీ, హుజురాబాద్, ఇద్దరు మైనర్లు వున్నారని తెలిపారు. గంజాయి త్రాగటానికి, అమ్మటానికి అలవాటు పడిన నిందితులు నీలం రాజు, మరో ఇద్దరు మైనర్లు హుజురాబాద్ నుండి శృంగవరపు కోట వెళ్లి తెలిసిన వ్యక్తి వద్ద 5కేజీల గంజాయి తక్కువ ధరలకు కొనుగోలు చేసినట్లు వివరించారు. కొనుగోలు చేసిన గంజాయిని హుజురాబాద్ లో గంజాయి త్రాగటానికి అలవాటుపడిన వ్యక్తులకు చిన్న చిన్న ప్యాకెట్ చేసి విక్రయించేందుకు తిరిగి ట్రైన్ లో ఖమ్మం వచ్చిన నిందితులు ఖమ్మం రైల్వే స్టేషన్ లో దిగి ఇక్కడ నుండి బస్ లో హుజురాబాద్ వెళ్ళుటకు బస్ స్టేషన్ కు వెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారని తెలిపారు. వారి వద్ద నుండి 5కేజీల ఎండు గంజాయి, 3సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటునట్లు తెలిపారు.

# నైపుణ్యం అభివృద్ధి చేసుకుంటేనే ఉపాధి అవకాశాలు ఎక్కువ-జిల్లా కలెక్టర్ రాజర్షి షా

మెదక్, జనవరి 27: (నేటినిజం ప్రతినిధి): నైపుణ్యం అభివృద్ధి చేసుకుంటేనే ఉపాధి అవకాశాలు ఎక్కువగా దొరుకుతాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా నిరుద్యోగ యువతకు సూచించారు. స్థానిక వైస్రాయ్ గార్డెన్ లో శనివారం జరిగిన ఉద్యోగ మేల లో ముఖ్య అతిది గా పాల్గొన్నారు. ఉద్యోగ మేళా ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుదూరా ప్రాంతాల నుంచి వచ్చిన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఉద్యోగ మేల తో నిరుద్యోగులకు గొప్ప అవకాశం అన్నారు. నూతన తెలంగాణ ప్రభుత్వం ప్రతి మండలం లో ఒక ఇంటర్ నేషనల్ స్కూల్, రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మాణా నికి అవసరమైన చర్యలు తీసుకుం టుందన్నారు. ఇతర దేశాల్లో ఉన్న వారు 12 వ తరగతి తర్వాత నైపుణ్యం తో ఉద్యోగాలకు వెలుతారాన్నరు. కేవలం నైపుణ్యం వల్ల ఎన్నో నూతన ఉద్యోగాల కోసం పోటీ పడోచ్చన్నరు. నూతన ఉద్యోగాల లో నియామకం పొందే వారు ఎలాంటి అపోహలకు తావులేదు అన్నారు. అనుభవం తో ఉద్యోగాలలో ప్యాకేజ్ (జీతం) లలో మార్పు లు వస్తాయన్నారు. వివిధ సంస్థలు ఏర్పాటు చేసిన స్టాల్ లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ చైర్మన్ సాబ్యసాచి ఆదేశా నుసారం జిల్లా కలెక్టర్ అనుమతితో జిల్లా లోని యువతీ యువకుల కోసం మెగా జాబ్ మేళా ఏర్పాటు చేశామ న్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలువ ూలాల దాదాపు 70 కంపెనీల ప్రతిని ధులు సుమారు నాలుగువేల ఖాళీలతో ఇందులో పాల్గొన్నాయని, 5వ తరగతి నుండి పీజీ వరకు. వయస్సు 18 నుండి 30 వరకు గల యువతీ యువకులు 615 మంది రిజిస్టరు చేసుకొని, సెలెక్టెడ్ 52 మంది, ప్రాసెస్ లో ఉన్న వాళ్ళు 165 మంది ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకున్నరని తెలిపరు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీ ఓ రాజేశ్వర్ జిల్లా యువజన క్రీడా అధికారి నాగరాజు, మెదక్ ఎం ఆర్ఓ లు శ్రీనివాస్, వివిధ కంపెనీల హెచ్ ఆర్‌లు పాల్గొన్నా రు.

# మళ్లీ పులి సంచారం.. బెంబేలెత్తుతున్న ప్రజలు



అమరావతి, జనవరి 27:ఏలూరు జిల్లాలో పులుల సంచారం ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. ఇటీవల పులుల సంచారం కలవర పెడుతుంది. తాజాగా సత్తెన్నగూడెం గ్రామ శివారులోని ఒక తోటలో రం పెద్ద పులి జాడలు కనిపించాయి. దాంతో ఆ ప్రాంత వాసులు జంకుతున్నారు.

వివరాల్లోకి వెళ్తే బుట్టాయిగూడెం, కొయ్యలగూడెం, నల్లజర్ల మండలాల ప్రజలను గత ఐదు రోజుల నుంచి పులి భయం వెంటాడుతోంది. తాజాగా ద్వారకాతిరుమల మండలం సత్తెన్నగూడెం శివారులోని ఒక తోటలో రైతులకు పులి జాడలు కనిపించాయి.

దాంతో వారు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న అటవీశాఖ రేంజ్ అధికారి ఎస్వీకే కుమార్, డీఆర్వో రామలింగాచార్యులు, సెక్షన్ అధికారి జగదీష్, బీట్ అధికారులు మెహబూబ్, కె.దుర్గారావు, సిబ్బంది ఉదయం పులి పాద ముద్రలను ప్లాస్టరాఫ్ ప్యారీస్ ద్వారా సేకరించారు.

అవి పెద్ద పులి పాద ముద్రలేనని వారు ప్రాథమికంగా అంచనా వేశారు. దాన్ని నిర్ధారించేందుకు వైల్డ్‌లైఫ్ ల్యాబ్‌కు పాదముద్రను పంపారు. అలాగే చుట్టు పక్కల పొలాలను పరిశీలించి, అక్కడి రైతులతో మాట్లాడి వివరాలను సేకరించారు. గ్రామస్తులు, రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గేదెలను, ఆవులను, మేకలను బయట కట్టివేయవద్దన్నారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే 1800 4255 909 నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు.

# ఇంటర్‌లో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం -కలెక్టరు రాజర్షి షా

మెదక్, జనవరి 27: (నేటినిజం ప్రతినిధి):ఇంటర్ లో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యం గా అధ్యాపకులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధ్యాపకులకు సూచించారు. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం లో ఉన్న ఎల్లెంకి ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం జిల్లా విద్యాధికారి సత్యనారాయణ తో కలెక్టర్ రాజర్షి షా, సందర్శించారు. ఈ సందర్భగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు, 100% ఉత్తీర్ణత సాధించేందుకు ఇంటి వద్ద తీసుకోవాల్సిన చర్యలు మరియు విద్యార్థుల ప్రిపరేషన్ గురించి సూచనలు చేయడం జరిగింది. ఈ రెండు నెలల కాలం మంచిగా కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు అని తెలియజేశారు. విద్యార్థులను టీవీ మాధ్య మాలకు ఫోన్లకు దూరంగా ఉంచాలని వారు సరిగ్గా చదువుకున్నారా లేదా అని పరిశీలించాలని నిరంతరం అధ్యాపకులకు అందుబాటులో ఉండాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవాలని అధ్యాపకులు ఇచ్చే సూచనలను మంచి ఫలితాలు సాధించాలని, విద్యార్థుల ప్రిపరేషన్-ప్రణాళిక గురించి వారితో ముచ్చటించాదు జరిగింది. విద్యార్థులు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను గ్రాండ్ టెస్ట్ లను సద్వినియోగ పరుచుకోవాల ని, విద్యార్థులను పాఠశాలకు గైర్హాజరు కాకుండా చూడాలని ,చదువు తప్ప వేరే ఇతర పనులు విద్యార్థులకు చెప్పకుండా ఉండాలని తెలియజేశారు. కళాశాల లో అధ్యాపకులతో సిలబస్, విద్యార్థుల హాజరు, ం.ః.అ.ఆ గ్రూపు గా విభజించిన విద్యార్థుల యొక్క స్థాయిని తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా కష్ట పడి చదివి , అధ్యాపకులకు తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో పోటెత్తిన భక్తజనం.. దర్శనానికి 25 గంటల సమయం ..

తిరుపతి, జనవరి 27:తిరుమలలో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. తిరుమల కొండ నిండా భక్తులే ఉన్నారు. వరుస సెలవులు వీకెండ్ కావడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. తమిళనాడు, కర్ణాటక భక్తులు భారీగా తిరుమలకుతరలి వచ్చారు. తిరుమల శ్రీవారి దర్శనానికి 25 గంటల సమయం పడుతోంది. తిరుమలలో ఎటు చూసిన గోవిందా? గోవిందా అంటూ భక్తులు క్యూలైన్ లోకి చేరుకుంటున్నారు. ఇప్పటికే వైకుంఠం క్యూ కాంపెక్స్ లోని అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి.

శుక్రవారం ఉదయం నుంచి తిరుమలలో అనూహ్య రీతిలో భక్తుల రద్దీ కొనసాగుతూ వస్తుంది. రెండో రోజైన శనివారం కూడా ఒక్కసారిగా భక్తుల రద్దీ పెరిగి వైకుంఠం క్యూ కాంప్లెక్స్ పూర్తిగా నిండిపోయింది. బయట క్యూలైన్లలో భక్తులు భారీగా బారులు తీరి ఉన్నారు. మరో రెండు రోజులపాటు రద్దీ కొనసాగే అవకాశం ఉందని టీటీడీ అధికారులు భావిస్తున్నారు. ఇక క్యూలైన్ లో వేచిఉన్న భక్తులకు టీటీడీ అన్నప్రసాదాలను శ్రీవారి సేవకుల ద్వారా అందిస్తోంది. క్యూలైన్‌లో ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసింది టీటీడీ. వైకుంఠము రెండు లోని 33 కంపార్ట్మెంట్ లన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. వైకుంఠము ఒకటి లోని 16 కంపార్ట్ మెంట్‌లో భక్తులు నిండిపోయారు. ఒక్కో కంపార్ట్మెంట్ లో 500 మంది భక్తులు వేచి ఉన్నారు. గంటకు 4 వేల మంది భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు అధికారులు. మరోవైపు పెరుగుతున్న క్యూలైన్‌తో దాదాపు 4 కిలో మీటర్ల వరకు చేరారు భక్తులు. 7 నారాయణ గిరి షెడ్లలోనూ భక్తులు నిండిపోయారు. ఏటిసి సర్కిల్ నుంచి ఎస్ఎంసి మీదుగా లేపాక్షి, రామ్ భగీచ, ఫైర్ స్టేషన్, వరహా స్వామి గెస్ట్ హౌస్, సేవా సదన్ నుంచి స్వామి దర్శనం కోసం క్యూలైన్‌లోకి భక్తులను అనుమతిస్తున్నారు టీటీడీ అధికారులు. భక్తులు రద్దీ ఎక్కువగా ఉండటంతో.. వసతి సౌకర్యం దొరక్క ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు భక్తులు. అనూహ్యంగా భక్తులు పోటెత్తడంతో శ్రీవారి సేవా సదన్ వరకు రద్దీ నెలకొంది. వీకెండ్? కావడంతో శ్రీవారి మెట్ల మార్గాలలో భక్తుల కోలాహలం కనిపిస్తుంది.

# సిద్ధం పేరుతో వైసీపీ ఎన్నికల శంఖారావం.. నేడు విశాఖలో సిఎం జగన్ పర్యటన..

అమరావతి, జనవరి 27:ఏపీ సిఎం జగన్ ఇవాళ విశాఖలో పర్యటించనున్నారు. సిద్ధం పేరుతో వైసీపీ ఎన్నికల శంఖారావం పూరించడానికి భీమిలీలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసింది. ఈ సభకు దాదాపు 34 నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు, గృహసారథులు రావాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. దీంతో ఇప్పటికే పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మధ్యాహ్నాం వైజాగ్ చేరుకోనున్న సీఎం జగన్ భీమిలీ నంగివలసలో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ నేతలకు దిశానిర్ధేశం చేయనున్నారు. పార్టీ శ్రేణులతో ఆయన మాటమంతి నిర్వహిస్తారు.

# అయోధ్య బైపాస్ ప్రాజెక్ట్ యొక్క ప్రాజెక్ట్ ప్రణాళిక మరియు అమలును పీఎం గతిశక్తి ప్రోత్సహిస్తుంది

న్యూఢిల్లీ, జనవరి 27:131కి పైగా మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల సమగ్ర ప్రాంత-ఆధారిత సామాజిక-ఆర్థిక అభివృద్ధిని అంచనా వేయడానికి గత రెండేళ్లుగా పీ ఎం గతిశక్తి ఆధ్వర్యంలో 64 నెట్‌వర్క్ ప్లానింగ్ గ్రూప్ (ఎన్ పి జి) సమావేశాలు జరిగాయి. అయోధ్య బైపాస్ ప్రాజెక్ట్ 52వ ఎన్ పి జి సమావేశంలో కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్‌గా అంచనా వేయబడింది.

అయోధ్య బైపాస్ ప్రాజెక్ట్ 67.57 కి.మీ (4/6 లేన్ ఉత్తర అయోధ్య బైపాస్ మొత్తం పొడవు 35.40 కి.మీ + 4/6 లేన్ సదరన్ అయోధ్య బైపాస్ నిర్మాణం; మొత్తం పొడవు 32.172 కి.మీ) గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్, ఇది లక్నో, బస్తీ, గోండా వంటి కీలక జిల్లాలను కవర్ చేస్తుంది. ఈ ప్రాజెక్ట్ ఈ మూడు జిల్లాల్లోని పర్యాటక మరియు యాత్రికుల ప్రదేశాలతో సహా ఆర్థిక, సామాజిక మరియు రవాణా కేంద్రాలకు కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది.

అయోధ్య రెండు ఆర్థిక కేంద్రాల (లక్నో మరియు గోరఖ్‌పూర్) మధ్య ఉంది. తోలు, ఇంజనీరింగ్ వస్తువులు, నిర్మాణ వస్తువులు, ఇనుము మరియు ఉక్కు మొదలైన ప్రధాన వస్తువులు నగరం గుండా వెళతాయి కాబట్టి ఈ బైపాస్ మార్గం నిర్మాణం నిరంతరాయంగా సరకు రవాణాను సులభతరం చేస్తుంది మరియు రద్దీని తగ్గిస్తుంది.

అయోధ్య చుట్టుపక్కల ఎనిమిది ప్రధాన ప్రాంతాల చుట్టూ ప్రయాణీకులు మరియు సరుకు రవాణా వాహనాల రాకపోకలలో (2023లో 89,023 మరియు 2033లో 216,928 నుండి) పెరుగుదలను అందించగలదని భావిస్తున్న ఈ బైపాస్, జాతీయ రహదారులు (ఎన్ హెచ్ 27: లక్నో? అయోధ్య -గోరఖ్‌పూర్; ఎన్ హెచ్-330 ఏ: రాయ్‌బరేలి -అయోధ్య; ఎన్ హెచ్-330: సుల్తాన్‌పూర్-అయోధ్య-గోండా మరియు ఎన్ హెచ్-135 ఏ: అక్బర్‌పూర్ -అయోధ్య) లను అనుసంధానిస్తూ ప్రజలు మరియు వస్తువుల యొక్క నిరంతర రాకపోకలను కూడా అనుమతిస్తుంది మరియు ప్రయాణ సమయాన్ని కనిష్ట స్థాయికి తగ్గిస్తుంది.

ఈ ప్రాజెక్ట్ రైల్వే స్టేషన్లు (అయోధ్య రైల్వే స్టేషన్, సోహ్వాల్ రైల్వే స్టేషన్, ఏ ఎన్ దేవ్ నగర్ రైల్వే స్టేషన్ మరియు అయోధ్య కాంట్ రైల్వే స్టేషన్) మరియు విమానాశ్రయం (అయోధ్య విమానాశ్రయం వద్ద) వంటి సమగ్ర మౌలిక సదుపాయాలతో బహుళ-మోడాలిటీని మెరుగుపరుస్తుంది.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో (తి) ప్రయాగ్‌రాజ్ – రాయబరేలి ప్రాజెక్ట్ (ప్రయాగ్‌రాజ్ సిటీ బైపాస్ (మొత్తం పొడవు- 64.763 కి.మీ) నిర్మాణం; (తితి) గోరఖ్‌పూర్‌తో (తితి) గోరఖ్‌పూర్ -సిలిగురి కారిడార్-గోరఖ్‌పూర్ (ఉత్తర ప్రదేశ్) నుండి సిలిగురి (పశ్చిమ బెంగాల్) వరకు ప్రాజెక్ట్ విస్తరణ అభివృద్ధి; (తితితి) గోరఖ్‌పూర్-బరేలీ కారిడార్-గోరఖ్‌పూర్ నుండి రాంపూర్ వరకు ప్రాజెక్ట్ విస్తరణ తో సహా ఎన్ పీ జీ సమావేశాలలో మూల్యాంకనం చేయబడిన ఇతర ప్రతిపాదిత ప్రాజెక్టలతో పాటు పరస్పర ప్రయోజనాలనుపూర్తి చేయడానికి మరియు తీసుకురావడానికి ఈ ప్రాజెక్ట్ రూపొందించబడింది.

అయోధ్య యొక్క ప్రాంతీయ అవస్థాపన ప్రాముఖ్యత దాని సాంస్కృతిక మరియు చారిత్రక ప్రాముఖ్యతను మించి విస్తరించింది, పరిసర ప్రాంతాల మొత్తం అభివృద్ధి మరియు కనెక్టివిటీలో ఇది కీలక పాత్ర పోషిస్తోంది. అయోధ్యలో ఇటీవల అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం (మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం) ఒక ముఖ్యమైన మైలురాయి, ఇది సందర్శకులకు సౌకర్యవంతమైన విమాన ప్రయాణ సౌకర్యాన్ని అందిస్తుంది. ఇది పర్యాటకాన్ని పెంచడమే కాకుండా అయోధ్యను జాతీయ మరియు అంతర్జాతీయ రవాణా గ్రిడ్‌కు కలుపుతుంది, ఆర్థిక మరియు సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహిస్తుంది. అయోధ్యలోని రైల్వే స్టేషన్ (అయోధ్య ధామ్ జంక్షన్ రైల్వే స్టేషన్) దేశంలోని ప్రధాన నగరాలతో నిరంతర కనెక్టివిటీని నిర్ధారిస్తూ, ఆధునిక ప్రమాణాలకు అనుగుణంగా పునరాభివృద్ధి చేయబడింది. పునరుద్ధరించిన స్టేషన్ ప్రస్తుత సామర్థ్యం 10 వేలతో పోలిస్తే 60 వేల మంది ప్రయాణికుల రాకపోకలను సులభతరం చేస్తుంది. మెరుగైన రైలు అవస్థాపన ప్రజల రాకపోకలను సులభతరం చేయడమే కాకుండా, వస్తువుల సమర్థవంతమైన రవాణాకు మద్దతు ఇస్తుంది, ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తుంది.

# రాష్ట్రంలో సచివాలయం ఎంతో గ్రామపంచాయతీ అంత కీలక పాత్ర పోషిస్తుంది- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



మహబూబాబాద్, జనవరి 27:(నేటినిజం ప్రతినిధి): పాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర మండలం లోని అవుతాపురం, కాన్వాయ్ గూడెం, రాజమాన్ సింగ్ తండా గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలే కాబట్టి, గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే బాధ్యత మన అందరి మీద ఉందని, రాష్ట్రాన్ని నడిపించడంలో సచివాలయం ఎంత కీలకపాత్ర పోషిస్తుందో, గ్రామాన్ని నడిపించడంలో కూడా గ్రామపంచాయతీ అంత కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను లబ్ధిదారులకు అందే విధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు చూడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన మాట ప్రకారం రెండు గ్యారెంటీ అమలు చేశామని, రాబోయే రోజుల్లో మరిన్ని గ్యారెంటీలను కూడా అమలు చేసి మాట నిలబెట్టుకుంటామన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు తాను కట్టుబడి ఉంటానని, వారు ఏ సమస్య ఉన్న తనను నేరుగా కలవవచ్చు అన్నారు. ఈ కార్యక్రమ ంలో పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీరెడ్డి, ఎమ్మార్వో మహేందర్, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జెడ్పిటిసి శ్రీరామ్ జ్యోతిర్మయి, మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు, స్థానిక సర్పంచులు గుగులోత్ పటేల్ నాయక్, సలిదండి మంజుల సుధాకర్, మద్దెల కరుణఆంజనేయులు, కార్యదర్శులు జగదీశ్వర్ గౌడ్, మహేష్, తాజుద్దీన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బీసీలు పాలన పగ్గాలు చేపట్టడానికి అర్హులు కారా!

### -బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్



మహబూబ్ నగర్ జనవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);మహబూబ్ నగర్ పార్లమెంటులో 65శాతం కు పైగా ఉన్న బీసీలు పాలన పగ్గాలు చేపట్టడానికి అర్హులు కారా! అని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ ప్రశ్నించారు. శనివారం పాలమూరు యూనివర్సిటీలో అడిగితే వచ్చేది శూన్యం పోరాడితేనే రాజ్యాధికారం గోడపత్రిక ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీల పల్లకి మోసే కూలీలుగానే ఉండాలా బీసీలకు అన్యాయం చేసే రాజకీయ పార్టీలకు వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బీసీలు తగిన గుణపాఠం చెబుదామని బీసీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 65 శాతం పైగా ఉన్న బీసీలకు జనాభా దామాషా ప్రకారం పాలనలో భాగస్వామ్యం లేకపోగా అగ్రవర్ణ రాజకీయ పార్టీలలో నామినేటెడ్ పదవులకు కూడా నోచుకోవడం లేదని సామాజిక న్యాయస్ఫూర్తికి విరుద్ధమని మండిపడ్డారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు మహబూబ్ నగర్ పార్లమెంటు సీటు బీసీలకే కేటాయించాలని, రేపు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి వస్తున్న కేంద్ర మంత్రి అమిత్ షా మహబూబ్ నగర్ పార్లమెంట్ బీజేపీ పార్టీ అభ్యర్థిగా బీసీ లకే అవకాశం కల్పించాలని, డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు బీసీ జపం చేసిన కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు కూడా బీసీలకే అవకాశం కల్పించాలని, బీసీలకు అవకాశం కల్పించిన పార్టీకే బీసీసేన మద్దతిస్తుందని తెలిపారు. బీసీ వ్యతిరేక నిర్ణయం తీసుకునే పార్టీలకు ఓటమి తద్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోబీసీ సేన జిల్లా అధ్యక్షులు బాలస్వామి, గాలన్న, విద్యార్థి బృందం చిక్కొండ ఆంజనేయులు యాదవ్,అజయ్ బాబు, గౌడుగు నరసింహులు, అశోక్ యాదవ్ మహేష్,భరత్ బాబు,అంజప్ప, శ్రీశైలం, నవీన్,తాయప్ప, సాయి తదితరులు పాల్గొన్నారు

# నోటీసులు పంపించడంపై రామచంద్రయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం

అమరావతి జనవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: అప్రజాస్వామిక విధానాలు, నియంత్రత్వ పోకడలు నచ్చకే వైసీపీ కి రాజీనామా చేశానని ఎమ్మెల్సీ రామచంద్రయ్య అన్నారు. ఆయనకు శాసన మండలి శనివారం నాడు నోటీసులు పంపించింది. నోటీసులు పంపించడంపై రామచంద్రయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "పార్టీకు రాజీనామా చేయడంపై వివరణ ఇవ్వాలని ఈనెల 8వ తేదీన శాసన మండలి నుంచీ నాకు నోటీసులు అందాయి. నా సతీమణి ఆరోగ్య పరిస్థితి బాగోనందున, నోటీసులపై స్పందించడానికి నాలుగు వారాల వ్యవధి కావాలన్నాను. నాకు సమయం ఇవ్వకుండా, నా వివరణ కోరకుండా.. చర్యలకు ఉపక్రమించడం అన్యాయం.. రాజ్యాంగ విరుద్దం. ఎమ్మెల్సీగా నేను వైసీపీకి విధేయుడినై ఉండాలా.. రాజ్యాంగానికి బద్ధుడినై ఉండాలా? ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి పరిపాలనలో రాజ్యాంగబద్ధంగా వ్యవహరిస్తున్నారా" అని ఎమ్మెల్సీ రామచంద్రయ్య మండిపడ్డారు.

# ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే విజయం తథ్యం

### -అంగవైకల్యం అన్నది శరీరానికి గానీ మనస్సుకు కాదు.
### -జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.

సంగారెడ్డి, జనవరి 27(నేటి నిజం ప్రతినిధి) దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే వారు అనుకున్న లక్ష్యాలను సాధించి విజయాలను సొంతం చేసుకోగలుగుతారని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు.

జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా స్థాయి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు 2023-24,మరియు లూయిస్ బ్రెయిలీ జయంతిని నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ, అంగవైకల్యం అన్నది శరీరానికి గాని మనసుకు కాదని, దృఢ సంకల్పంతో ఆశయాన్ని నిర్ణయించుకుని ఆ దిశగా అడుగులు వేస్తే కచ్చితంగా అనుకున్నది సాధిస్తారన్నారు.

ఈ సందర్భంగా తన ఐఏఎస్ బ్యాచ్ అధికారి అజయ్ ఆరోరా విజయాన్ని సభికులకు చెప్పారు. ఆయన పూర్తి అంధుడైనప్పటికీ పట్టుదల ఆత్మవిశ్వాసంతో విజయాన్ని సాధించారని, రాజస్థాన్ క్యాడర్లో ఐఏఎస్ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. ఆయన లాంటివారు అందరికీ స్ఫూర్తి ప్రదాతలన్నారు.

దివ్యాంగులు సమాజంలోని సకలాంగులకు ఎంతమాత్రం తీసిపోకుండా తమ ప్రతిభను చాటుకుంటున్నారన్నారు. ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ, మరింత ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని, జీవితంలో మంచిగా స్థిరపడాలని కలెక్టర్ ఆకాంక్షించారు.



జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జె.హనుమంతరావు మాట్లాడుతూ దివ్యాంగులు తమలో ఉన్న వైకల్యాన్ని గురించి ఆలోచించకుండా తమలో ఉన్న నైపుణ్యాలను, ప్రావీణ్యతను వెలికి తీసుకురావాలన్నారు. రాజ్యాంగపరంగా దివ్యాంగులు పొందాల్సిన హక్కులకు అంతరాయం కలిగితే, తమ సమస్యలు నెరవేరకపోయినట్లయితే న్యాయ సేవా సదన్ లో ఒక చిన్న దరఖాస్తు ఇస్తే చాలన్నారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. దివ్యాంగులకు అవసరమైన సహాయం అందిస్తామన్నారు.

ఈ సందర్భంగా ఆయన వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు.తమను న్యాయ సలహా కోసం సంప్రదించవచ్చని తెలిపారు. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని ఉద్బోధించారు.

ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సామాజిక సేవలందించిన దివ్యాంగులను కలెక్టర్, డి.ఎస్.ఎల్.ఎ సెక్రటరీ మేమొంటో, ప్రశంసా పత్రాలను బహూకరించారు. దివ్యాంగులకు సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను సత్కరించారు.

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. బ్యాటరీ వీల్ చైర్స్(2), ఫోర్ జి స్మార్ట్ ఫోన్స్(3), రిట్రో ఫిట్టేడ్ మోటారైజ్డ్ వెహికల్స్(8) అర్హులైన దివ్యాంగులకు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డి డబ్ల్యు ఓ సంధ్యారాణి,డీఆర్డీఓ శ్రీనివాసరావు, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గాయత్రీ దేవి, జడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఈవో వెంకటేశ్వర్లు, మెప్మా పీడీ గీత, ఏపీడి సూర్యారావు, సిడిపిఓ రేణుక, యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు కూనవేణుగోపాల్, దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు జుబేదా, మన్నె పోచయ్య, బొక్క ఇస్మాయిల్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, దివ్యాంగులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం పనులను త్వరగా పూర్తిచేయాలి: మంత్రి తుమ్మల



ఖమ్మం, జజనవరి 27:(నేట నిజం ప్రతినిధి): ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో రూ.20 లక్షల అంచనావ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు జిల్లా కేంద్రంలో అన్ని సౌకర్యాలతో కార్పోరేటు స్థాయిలో వైద్య సేవంలందిస్తున్న జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి అనుసందానంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు నిర్మించి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సేవలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. గ్రామ సర్పంచ్ వాంకుడోతు విజయ, రఘునాథపాలెం తహశీల్దారు విల్సన్, ఎంపిడిఓ రామకృష్ణ, మండల విద్యాధికారి శ్రీనివాస్, మెడికల్ అఫీసర్ బాలకృష్ణ, ప్రోగ్రామ్ ఆఫీసర్ నిలోహణ, వ్యవసాయ శాఖ ఏడి శ్రీనివాస్, ట్రైబల్ వెల్ఫేర్ ఇ.ఇ తాణాజి, పంచాయితీరాజ్ డి.ఇ ఆదిత్యనాథ్, ఆర్అండ్బి ఏఇ.విశ్వనాథ్, అధికారులు, ప్రజాప్రతినిధులు వైద్య సిబ్బంది తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు పోటీతత్వాన్ని పెంపొందుతుంది

### – మున్సిపల్ చైర్ పర్సన్ జిందం జిందం కళ చక్రపాణి
### – శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో జోనల్ స్పోర్ట్స్ మీట్



రాజన్న సిరిసిల్ల, జనవరి 27:(నేటినిజం ప్రతినిధి): క్రీడలతో విద్యార్థులకు చాలా లాభాలు జరుగుతాయని ప్రత్యేకంగా ధృఢ సంకల్పంతో పాటు పోటీ తత్వాన్ని పెంపొందించవచ్చునని సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి అన్నారు. శనివారం సిరిసిల్ల పట్టణంలోని మినీ స్టేడియంలో కరీంనగర్, మంచిర్యాల జోనల్ లోని విద్యార్థిని విద్యార్థులకు శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆన్వెల్ ఫిట్- ఇండియా పోటీలు జరిగాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు వారి ఆటశైలి నుండి స్ఫూర్తి తీసుకొని ఘనవిజయాలవైపు పయనించాలని సూచించారు.

ఈ విద్యార్థులకు తప్పనిసరిగా వివిధ క్రీడాంశాల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలో పాల్గొనలా ప్రోత్సాహకం అందించి నాణ్యతమైన శిక్షణ అందించాలని తద్వారా పాల్గొనే ప్రతి పోటీలలో విజయాన్ని చాలా సునాయాసంగా సాధించవచ్చునని చెప్పారు. విద్యార్థులు కూడా క్రీడల్లో ఆసక్తిని ప్రదర్శించి వారికి నచ్చిన క్రీడను ఎంపిక చేసుకొని నైపుణ్యాన్ని సాధించి ఘనవిజయం సాధించాలని సూచించారు.

శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం ముద్ర కోల రాజు మాట్లాడుతూ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా ప్రతి క్రీడలో పాల్గొని విజయం వైపు అడుగులు వేయాలని వారు చెప్పారు. అతి చిన్న వయస్సులోనే అద్భుతాలు సృష్టిస్తున్న పలు క్రీడాకారుల నుండి ఉత్సాహాన్ని పొంది వివిధ దశల్లో పాల్గొనాలని తెలుపుతూ విద్యార్థులకు ఒత్తిడినుండి ఉపశమనం కల్గించడానికై మరియు ఉత్సహాన్ని నింపడానికై నేడు జోనల్ విద్యార్థులకు వివిధ క్రీడ పోటీలను నిర్వహించడం జరిగినదని చెప్పారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో

**మున్సిపల్ కమిషనర్ అయ్యాజ్,**

డివిజన్ మేనేజర్ సదాశివరెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ పల్లె ప్రవీణ్ పాఠశాల ప్రిన్సిపాల్, తల్లితండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# పవన్ ప్రకటనతో అయోమయంలో టిడిపి క్యాడర్

### -టీడీపీ కేంద్ర కార్యాలయానికి తరలివచ్చిన రాజానగరం, రాజోలు నియోజకవర్గాల కార్యకర్తలు

అమరావతి, జనవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రెండు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించడం ఇప్పుడు గందరగోళానికి దారి తీసింది. మండపేట, అరకు అభ్యర్థులను టీడీపీ చీఫ్ చంద్రబాబు నాయుడు ప్రకటించడంతో తప్పని పరిస్థితుల్లో తాను కూడా రాజానగరం, రాజోలు నియోజకవర్గాల జనసేన అభ్యర్థులను ప్రకటిస్తున్నట్లు నిన్న(శుక్రవారం) పవన్ చెప్పిన విషయం తెలిసిందే. అయితే పవన్ జనసేన అభ్యర్థుల ప్రకటన ఆ రెండు నియోజకవర్గాల టీడీపీ క్యాడర్‌ను షాక్‌కు గురిచేసింది.

ఈ క్రమంలో శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయానికి రాజానగరం, రాజోలు నియోజకవర్గాల కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

పవన్ ప్రకటనతో ఆ రెండు నియోజకవర్గాల కార్యకర్తలు హుటాహుటిన టీడీపీ కార్యాలయానికి తరలివచ్చారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడితో ఆ రెండు నియోజకవర్గాల టీడీపీ కార్యకర్తలు సమావేశమయ్యారు.

రాజానగరం, రాజోలు సీట్లు జనసేన పార్టీ పోటీ చేస్తున్న దానిపై తెలుగు తమ్ముళ్లు అలకపూనినట్లు తెలుస్తోంది. మరోసారి పవన్ కళ్యాణ్ నిర్ణయాన్ని పున:పరిశీలించాలని అచ్చెన్నాయుడిని రాజోలు, రాజానగరం టీడీపీ నేతలు కోరినట్లు సమాచారం. రాజోలుకు గొల్లపల్లి సూర్యారావు, రాజానగరానికి బొడ్డు వెంకటరమణ చౌదరి ఇంచార్జిలుగా ఉన్న విషయం తెలిసిందే.

దీంతో ఆ నేతల్లో ఆందోళన స్పష్టం కనబడుతోంది. పవన్ మరోసారి ఆలోచస్తారా?.. చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే ఆందోళనల ఆ రెండు నియోజకవర్గాల తెలుగు తమ్ముళ్లో నెలకొంది.

# గత 10 సంవత్సరాలలో, భారతదేశం యొక్క డిజిటల్ ఆర్థిక వ్యవస్థ మన యువతకు కొత్త శక్తి వనరుగా మారింది

న్యూఢిల్లీ, జనవరి 27:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు ఢిల్లీలోని కరియప్ప పరేడ్ గ్రౌండ్‌లో వార్షిక ఔఅఅ ఖఓ ర్యాలీలో ప్రసంగించారు. శ్రీ మోదీ ఒక సాంస్కృతిక కార్యక్రమాన్ని వీక్షించారు మరియు బెస్ట్ క్యాడెట్ అవార్డులను ప్రదానం చేశారు. ఝాన్సీ నుండి ఢిల్లీ వరకు ఔఅఅ గర్ల్స్ మరియు నారీ శక్తి వందన్ రన్ (ఔఖీఎ) ద్వారా మెగా సైక్లోథాన్‌లో కూడా అతను జెండా ఊపాడు.

సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, తాను మాజీ ఎన్‌సిసి క్యాడెట్‌గా, ఎన్‌సిసి క్యాడెట్‌ల మధ్య ఉన్నప్పుడు జ్ఞాపకాలు గుర్తుకు రావడం సహజమని అన్నారు. "ఔఅఅ క్యాడెట్‌ల మధ్య ఉండటం ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ ఆలోచనను హైలైట్ చేస్తుంది", దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన క్యాడెట్‌ల ఉనికిని గమనించిన సందర్భంగా ప్రధాన మంత్రి అన్నారు. ఎన్‌సిసి రంగం నిరంతరం అభివృద్ధి చెందుతోందని సంతోషం వ్యక్తం చేసిన ఆయన, నేటి సందర్భం కొత్త ప్రారంభాన్ని సూచిస్తుందని అన్నారు. వైబ్రంట్ విలేజెస్ పథకం కింద ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న సరిహద్దు ప్రాంతాలకు చెందిన 400 మందికి పైగా గ్రామాల సర్పంచ్‌లు, దేశవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాలకు చెందిన 100 మందికి పైగా మహిళలు ఉన్నారని ఆయన గుర్తించారు.

ఈ ర్యాలీ 'ఒకే ప్రపంచం, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు' స్ఫూర్తిని బలోపేతం చేస్తోందని ప్రధాని సూచించారు. 2014లో జరిగిన ఈ ర్యాలీలో 10 దేశాలకు చెందిన క్యాడెట్లు ఉండగా, నేడు ఆ సంఖ్య 24కు చేరుకుందని ఆయన సూచించారు.

చారిత్రాత్మకమైన 75వ గణతంత్ర దినోత్సవాన్ని నారీ శక్తికి అంకితం చేశామని పేర్కొన్న ప్రధాని మోదీ, దేశంలోని ప్రతి రంగంలోనూ భారతదేశపు కుమార్తెలు సాధించిన ప్రగతిని దేశం ప్రదర్శించిందని అన్నారు. ఈ సందర్భంగా అవార్డు పొందిన క్యాడెట్లను ఆయన అభినందించారు. అతను వడోదర మరియు కాశీ నుండి సైకిల్ సమూహాలను అంగీకరించాడు మరియు అతను రెండు ప్రదేశాల నుండి ఎంపీగా పేర్కొన్నాడు.

సమాజంలో మహిళల పాత్ర సాంస్కృతిక ఏర్పాట్లు, సంస్థలకే పరిమితమవుతున్న ఘటనలను గుర్తుచేసుకున్న ప్రధాన మంత్రి, ఈ రోజు భారతదేశ పుత్రికలు భూమి, సముద్రం, గగతం లేదా అంతరిక్షం ఇలా అన్ని రంగాల్లోనూ సత్తా నిరూపించుకోవడాన్ని ప్రపంచం చూస్తోందని అన్నారు. రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొన్న మహిళల దృఢ సంకల్పాన్ని ఆయన ఎత్తిచూపారు మరియు ఇది రాత్రిపూట విజయం కాదు, గత 10 సంవత్సరాలుగా అంకితభావంతో చేసిన కృషి ఫలితం అని అన్నారు. "భారతీయ సంప్రదాయాలలో నారీని ఎల్లప్పుడూ శక్తిగా పరిగణిస్తారు", బ్రిటిష్ వారిని అణిచివేసిన రాణి లక్ష్మీబాయి, రాణి చెన్నమ్మ మరియు క్వీన్ వేలు నాచియార్ వంటి వీర యోధులను ప్రస్తావిస్తూ ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. గడచిన 10 సంవత్సరాలలో ప్రభుత్వం దేశంలో నారీ శక్తి యొక్క ఈ శక్తిని నిరంతరం పటిష్టం చేసిందని ప్రధాన మంత్రి అన్నారు. ఒకప్పుడు నిషేధించబడిన లేదా పరిమితం చేయబడిన రంగాలలోకి మహిళల ప్రవేశంలో ఉన్న అన్ని అడ్డంకులను తొలగించడాన్ని ఆయన ప్రస్తావించారు మరియు మూడు రక్షణ దళాల ముందు వరుసను తెరవడం, రక్షణలో మహిళలకు శాశ్వత కమిషన్ మరియు కమాండ్ పాత్రలు మరియు పోరాట స్థానాలకు ఉదాహరణలు ఇచ్చారు. "అగ్నివీర్ అయినా, ఫైటర్ పైలట్ అయినా, మహిళల భాగస్వామ్యం పెరుగుతోంది", అని ప్రధాన మంత్రి అన్నారు. సైనిక్ స్కూల్స్‌లో బాలికల ప్రవేశాన్ని ప్రారంభించడాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. గత 10 సంవత్సరాలలో కేంద్ర సాయుధ దళాలలో మహిళల సంఖ్య రెండింతలు పెరిగిందని, రాష్ట్ర పోలీసు బలగాల్లో ఎక్కువ మంది మహిళలను నియమించుకునేలా రాష్ట్రాలు ప్రోత్సహిస్తున్నాయని శ్రీ మోదీ తెలియజేశారు.

సమాజంలోని మనస్తత్వంపై ఈ చర్యల ప్రభావం గురించి ప్రస్తావిస్తూ, ఇతర రంగాలలో కూడా మహిళల భాగస్వామ్యం పెరుగుతోందని ప్రధాని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్, ఇన్సూరెన్స్‌కు భరోసా కల్పించడంలో మహిళల సంఖ్య ఎక్కువగా ఉందని ఆయన సూచించారు. "స్టార్టప్‌లు లేదా స్వయం సహాయక బృందాల వంటి రంగాలలో కథ అదే విధంగా ఉంది" అని ఆయన చెప్పారు.

మహిళల భాగస్వామ్యంతో ప్రతిభాపాటవాలు పెరగడం విక్షిత్ భారత్ ఆవిర్భావానికి గుర్తుగా నిలుస్తుందన్నారు. "ప్రపంచం మొత్తం భారతదేశం వైపు "విశ్వ మిత్ర"గా చూస్తోందని, భారతదేశ పాస్‌పోర్ట్ యొక్క పెరుగుతున్న బలాన్ని ప్రధాని మోదీ సూచించారు. "భారతదేశంలోని యువత ప్రతిభ మరియు నైపుణ్యంలో చాలా దేశాలు అవకాశాన్ని చూస్తున్నా యి" అని ఆయన అన్నారు.

రాబోయే 25 ఏళ్లలో దేశం యొక్క భవిష్యత్తును రూపొందించడంలో వారి కీలక పాత్రను నొక్కి చెబుతూ, భారతదేశ యువత కోసం ప్రధాని నరేంద్ర మోడీ తన దృష్టిని వివరించారు. హృదయపూర్వకంగా మాట్లాడుతూ, "ఈ పరివర్తన యుగం, రాబోయే 25 సంవత్సరాలు, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని సృష్టించడమే కాకుండా, ప్రధానంగా యువతకు ప్రయోజనం చేకూరుస్తుంది, మోడీకి కాదు" అని ప్రధాని మోదీ ప్రకటించారు. భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో యువకులను ప్రాథమిక లబ్ధిదారులుగా పేర్కొంటూ, "ఈ యుగంలో అతిపెద్ద లబ్ధిదారులు మీలాంటి యువకులే" అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. అతను నిరంతర కృషి యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పాడు, "మీరందరూ శ్రేష్ఠత కోసం నిరంతరం కృషి చేయడం అత్యవసరం."

గత దశాబ్దంలో వివిధ రంగాలలో సాధించిన ప్రగతిని ప్రతిబింబిస్తూ, "గత 10 సంవత్సరాలలో, నైపుణ్యాల అభివృద్ధి, ఉపాధి మరియు వ్యవస్థాపకత కోసం పెద్ద ఎత్తున ప్రతి రంగంలో గణనీయమైన కృషి జరిగింది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారతదేశ పురోగతిని నడిపించడంలో గరిష్ట ప్రభావం కోసం యువత ప్రతిభ మరియు నైపుణ్యాలను ఉపయోగించుకోవాలని ఆయన నొక్కి చెప్పారు.

# పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలి:సుమతి డిఐజి(ఎస్ఐబి)

### - జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసిన డిఐజి



ఖమ్మం, జజనవరి 27:(నేటినిజం ప్రతినిధి): సారపాక ఐటిసి గెస్ట్ హౌస్ నందు జిల్లా పోలీస్ అధికారులతో డిఐజి (ఎస్ఐబి) సుమతి ఐపిఎస్ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం నేరుగా హైదరాబాదు నుండి ఐటీసీ గెస్ట్ హౌస్ నకు చేరుకున్న డిఐజి ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ స్వాగతం పలికారు. అనంతరం సమీక్షా సమావేశంలో పాల్గొన్న డిఐజి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ని జిల్లాలోని ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సమావేశంలో పాల్గొన్న అధికారులకు సూచించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు నిషేధిత మావోయిస్టుల కదలికలపై సమాచారాన్ని సేకరిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా సరిహద్దుల్లో చెక్పోస్టులను ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు చేపట్టాలని తెలిపారు. సిఆర్పిఎఫ్ బలగాలతో సమన్వయం పాటిస్తూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఐబి ఎస్పీ బి.రాజేష్, 81 బెటాలియన్ సిఆర్పిఎఫ్ కమాండెంట్ మనీష్ కుమార్ మీనా, 141 సీఆర్పిఎఫ్ కమాండెంట్ రితేష్ థాకూర్, కొత్తగూడెం ఓఎస్డి టి.సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్,151బిఎన్ అడిషనల్ కమాండెంట్ అయోధ్య సింగ్, డిఎస్పీలు వెంకటేష్, రాఘవేంద్రరావు, రమణ మూర్తి, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్ కొరకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

## –పభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, జనవరి 27:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ



ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర మున్నూరు కాపు వివిధ సంఘాల నేతలతో మంత్రి పొన్నం ప్రభాకర్ సచివాలయంలోని తన ఛాంబర్ లో శనివారం సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టిన విధంగా మున్నూరు కాపు కార్పొరేషన్ ని ఏర్పాటు చేయాలని మున్నూరు కాపు సంఘ నేతలు మంత్రి పొన్నం ప్రభాకర్ కి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వెనుకబడిన కులాల్లో మున్నూరు కాపు కులానికి న్యాయం చేయాలని, తమ కులంలో ఎక్కువ శాతం కుటుంబాలు వ్యవసాయంపైనే జీవనం సాగిస్తున్నారని మంత్రికి తెలిపారు. ఇప్పుడిప్పుడే తమ కులంలో అక్షరాస్యత పెరుగుతుందని మున్నూరు కాపు కార్పొరేషన్ ఫెడరేషన్ ఏర్పాటు చేస్తే తమ సంఘాలకు కొంత అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. గతంలో మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి మేరకే కార్పొరేషన్ ఏర్పాటు పై మేనిఫెస్టో లో చేర్చారని తెలిపారు. మున్నూరు కాపు జనాభా రాష్ట్రంలో 50 లక్షలకు పైగా ఉందన్నారు. వెంటనే కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం మాట్లాడుతూ బీసీ వర్గాలకు అన్నిటికి కలిపి బీసీ ఫెడరేషన్ ఉంటుందని 36 కులాలకు ఎంబీసీ కార్పొరేషన్ ఉందన్నారు.

బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో మున్నూరు కాపు కార్పొరేషన్ పై శాఖ పరంగా చేయాల్సినవి చేస్తామన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మున్నూరు కాపు కార్పొరేషన్ పై ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇప్పటికే పలుమార్లు తమ దృష్టికి తోసుకొచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గత ప్రభుత్వాలు మున్నూరు కాపు కార్పొరేషన్ ని ఏర్పాటు చేయలేకపోయాయని తమ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. 2014లో ఎంపీ గా ఉన్నప్పుడు కరీంనగర్, వేములవాడలో మున్నూరు కాపు భవనాలకు 10 లక్షల చొప్పున కేటాయించానని మంత్రి గారు గుర్తు చేశారు. మున్నూరు కాపు కార్పొరేషన్ కావాలంటే సంఘల్లో మున్నూరు కాపు రాజకీయ చైతన్యం రావాలని తెలిపారు. మున్నూరు కాపు నేతలు కూడా ఎమ్మెల్యేలు, మంత్రుల దృష్టికి తీసుకెళ్ళని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో బీసీ సంక్షేమంపై జరిగే సమావేశంలో మున్నూరు కాపు కార్పొరేషన్ పై సీఎం దృష్టికి తీసుకెళ్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, మున్నూరు కాపు వివిధ సంఘల నేతలు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్

ముంబై, జనవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఫైనాన్షియల్ అంశాలకు సంబంధించి ప్రతి నెలా ఏదో ఒక మార్పు ఉంటూనే ఉంటుంది. అయితే, మిగతా నెలలతో పోలిస్తే.. ఫిబ్రవరి నెల చాలా కీలకం అని చెప్పుకోవాలి. రానున్న ఫిబ్రవరి నెలలో ఫైనాన్షియల్ అంశాలకు సంబంధించి కీలక మార్పులు ఉండే అవకాశం కనిపిస్తోంది. ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. దీని ప్రభావం ప్రజల ఫైనాన్షియల్ అంశాలపై ప్రభావం చూపుతుంది. అలాగే.. పలు బ్యాంకులు ప్రకటించిన పథకాలకు కూడా జనవరి 30తో గడువు ముగియనుంది.

### –మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని రాయితీలను ప్రకటించనున్న ప్రభుత్వం
### –ప్రజల ఫైనాన్షియల్ అంశాలపై దీని ప్రభావం అవకాశం
### –ఈ బడ్జెట్‌పై వ్యక్తమవుతున్న అనేక ఊహాగానాలు

మోదీ ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావాలని పరిమితపిస్తున్న తరుణంలో వస్తున్న మధ్యంతర బడ్జెట్ ఇది. అందుకే ఈ బడ్జెట్‌పై అనేక ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ బడ్జెట్‌లో పన్ను మినహాయింపులు, ఆర్థిక సంస్కరణలు ఉంటాయని అంచనా వేస్తున్నారు. బడ్జెట్‌తో పాటు.. ఫిబ్రవరిలో కొన్ని ఇతర అంశాలకు సంబంధించి నియమాలలో కూడా మార్పులు జరుగనున్నాయి. ఇందులో పాక్షిక ఉపసంహరణలో మార్పులు, సావరిన్ గోల్డ్ బాండ్ పథకం న్యూ ఇన్‌స్టాల్‌మెంట్, ఎస్‌బిఐ హోమ్ లోన్ సహా పలు అంశాల్లో నియమ నిబంధనలు మారే అవకాశం ఉంది.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వ హయాంలో చివరి బడ్జెట్ ఇది. దేశాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అనేక రంగాలకు సంబంధించి కీలక ప్రకటనలు చేసే అవకాశం ఉంది. ప్రభుత్వం మూల ధన వ్యయాన్ని పెంచుతుందన్న ఆశాభావాన్ని పలువురు నిపుణులు వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్‌లో ప్రత్యేక ప్రకటన లు ఏమీ ఉండకపోవచ్చని చెబుతూనే.. మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం కొన్ని రాయితీలను ప్రకటించవచ్చని భావిస్తున్నారు.

**సావరిన్ గోల్డ్ బాండ్**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2023–24 ఆర్థిక సంవత్సరంలో సావరిన్ గోల్డ్ బాండ్ చివరి విడతను ఫిబ్రవరిలో విడుదల చేస్తుంది. నాఉః 2023–24 సిరీస్ 4 ఫిబ్రవరి 12న ఓపెన్ అవుతుంది. 16 ఫిబ్రవరి 2024న ముగుస్తుంది. అంతకు ముందు విడత డిసెంబర్ 18న ప్రారంభమై డిసెంబర్ 22న ముగిసింది. ఈ వాయిదా కోసం, సెంట్రల్ బ్యాంక్ బంగారం ధరను గ్రాముకు రూ.6,199గా నిర్ణయించింది.

**ఉపసంహరణ నియమాలు..**

నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఔఖా) కింద పెట్టుబడి పెట్టిన నిధులను పాక్షికంగా ఉపసంహరించుకోవడానికి మార్గదర్శకాలను నిర్దేశిస్తూ పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ జనవరిలో మాస్టర్ సర్క్యులర్‌ను జారీ చేసింది. మొదటి ఇల్లు కొనుగోలు లేదా నిర్మాణం కోసం మాత్రమే చందాదా రులు పాక్షిక ఉపసంహరణలు చేసుకోవచ్చని పెన్షన్ బాడీ స్పష్టం చేసింది. ఈ నిబంధన ఫిబ్రవరి 1 నుంచి అమలులోకి రానుంది.

**ఫాస్టాగ్ ఈ–కేవైసీ..**

కేవైసీ లేని అన్ని ఫాస్టాగ్‌లు జనవరి 31 తర్వాత డీయాక్టివేట్ అవుతాయని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఇప్పటికే ప్రకటించింది. ఫిబ్రవరి 1 లోపు వినియోగదారులు తమ ఫాస్టాగ్ ఐజఅ పూర్తి చేసుకోవాలి. కాగా, దేశ వ్యాప్తంగా దాదాపు 7 కోట్ల ఫాస్ట్‌ట్యాగ్‌లు జారీ అయ్యాయి. వీటిలో కేవలం 4 కోట్లు మాత్రమే యాక్టివ్‌గా ఉన్నాయి. ఇవి కాకుండా 1.2 కోట్ల డూప్లికేట్ ఫాస్టాగ్‌లు ఉన్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. వీటన్నింటినీ ఐడెంటీపై చేయడానికే ఈ–కేవైసీ చేయాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా నిర్ణయించింది.

**హోమ్ లోన్స్..**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రస్తుతం తన వినియోగదారులకు గృహ రుణాలపై భారీగా రాయితీలను అందిస్తోంది. 65 ఎజుబ కంటే తక్కువ వడ్డీ రేట్లకు గృహ రుణాలను అందిస్తోంది. హోమ్ లోన్‌పై ప్రాసెసింగ్ ఫీజు, రాయితీలకు చివరి తేదీ 31 జనవరి 2024 గా ఇప్పటికే ప్రకటించింది. ఈ రాయితీ ఫ్లెక్సిపే, ఎన్‌ఆర్‌ఐ, నాన్–లైఫ్, ప్రివిలేజ్, ఇతరులకు అందుబాటులో ఉంది.

**ధన్ లక్ష్మి ఎఫ్‌డి స్కీమ్..**

'ధన లక్ష్మి 444 డేస్' పేరుతో పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ (ఖుః) ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాన్ని తీసుకువచ్చింది. ఈ పథకం చివరి తేదీ జనవరి 31, 2024. అంతకు ముందు నవంబర్ 30, 2023 వరకే చివరి తేదీ ఉండగా.. దానిని జనవరి 31, 2024 వరకు పొడిగించింది. ఈ ఎఫ్‌డిలో డబ్బు పెట్టుబడి పెట్టే వారు గడువులోగా పెట్టుబడి పెట్టవచ్చు. ఈ ఎఫ్‌డీ కాలవ్యవధి 444 రోజులు. వడ్డీ రేటు 7.4%, సూపర్ సీనియర్లకు ఇది 8.05% చొప్పు వడ్డీ రేటు అందిస్తోంది.

# ఎన్గల్ రాజన్న ఆలయ నూతన కమిటీ ఎన్నిక

## –అధ్యక్షుడిగా గుంటి గంగాధర్

రాజన్న సిరిసిల్ల, జనవరి 27:(నేటినిజం ప్రతినిధి): చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు...

అధ్యక్షుడిగా గుంటి గంగాధర్, ఉపాధ్యక్షులుగా కుసుంబ కిష్ట స్వామి, మాదాసు స్వామి, ప్రధాన కార్యదర్శిగా లాండే ప్రసాద్, ప్రచారకర్తలుగా మాదాసు స్వామి, లకోట స్వదీశ్, క్యాషియర్లుగా లింగంపల్లి తిరుపతి, మొకిలే విజేందర్, గౌరవ అధ్యక్షులు 0గా బోరగాయు కమలాకర్, లింగంపల్లి సత్తయ్య, కార్యవర్గ సభ్యులతో పాటు సోషల్ మీడియా సభ్యులను ఎన్నుకున్నారు... నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు గుంటి గంగాధర్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేస్తుందన్నారు.. అధ్యక్షుడిగా ఎన్నుకున్న సభ్యులకు, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు

# శ్రీ రాజ రాజేశ్వర స్వామిని దర్శించుకున్న హై కోర్ట్ జడ్జిలు



రాజన్న సిరిసిల్ల, జనవరి 27:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో స్వామివారిని హైకోర్టు జడ్జిలు శ్రీ టి మాధవి దేవి , జె శ్రీనివాసరావు లు శనివారం దర్శించుకున్నారు. అంతకుముందు రాజన్న ఆలయ గెస్ట్ హౌస్ వద్ద హైకోర్టు జడ్జిలు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల జడ్జిలు శ్రీమతి ప్రేమలత, శ్రీమతి నీలిమ, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, అదనపు ఎస్పీ చంద్రయ్య, ఈఓ కృష్ణప్రసాద్ పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జడ్జిలకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆలయంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జడ్జిలు రాజన్న సన్నిధిలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.న్యాయమూర్తులను ఆలయ అద్దాల మంటపంలో అర్చకులు ఆశీర్వదించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ మధుసూదన్, తహశీల్దార్ మహేష్ కుమార్ లు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్యం విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఇండియా జోనల్ స్పోర్ట్స్ మీట్



రాజన్న సిరిసిల్ల, జనవరి 27:(నేటినిజం ప్రతినిధి): సిరిసిల్ల పట్టణములోని మినీ స్టేడియంలో కరీంనగర్, మంచిర్యాల జోన్లలోని విద్యార్థిని విద్యార్థులకు శ్రీ చైతన్యం విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం అన్వల్ ఫిట్ – ఇండియా జోనల్ స్పోర్ట్స్ మీట్ 2013–2024 క్యారమ్ ఆటల పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో వేములవాడ బ్రాంచ్ విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఖో–ఖో జూనియర్, చెస్ జూనియర్ విభాగం లో విద్యారతులు గెలుపొందడం జరిగింది.

ఈ కార్యక్రమములో విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం ముద్రకోల రాజు, డివిజనల్ మేనేజర్ సదాశివ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ పల్లె ప్రవీణ్, ప్రిన్సిపాల్ డి కుమారి, అకాడమిక్ డీన్ పర్లపల్లి శేఖర్, జోనల్, పిఇటీలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కోదండరాంని మర్యాదపూర్వకంగా కలిసిన టీజేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు లక్ష్మి



సంగారెడ్డి, జనవరి 27: (నేటినిజం ప్రతినిధి):టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం ని గవర్నర్ కోటలో ఎమ్మెల్సీగా తెలంగాణ ప్రభుత్వం నియమించినందున టీజేఏస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు లక్ష్మి మర్యాదపూర్వకంగా కలసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కోసం ఎన్నో ఉద్యమాలు చేసి జైలుకు వెళ్లి తెలంగాణ రావడానికి ఎన్నో ఉద్యమాలు చేసిన కోదండరాం ని పక్కన పెట్టిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం నాశనమైందని అన్నారు. తెలంగాణ ప్రజలు మార్పు కోసం ఉద్యమకారుల కోసం నిరుద్యోగుల కోసం మంచి ప్రజాపాలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ కోట లో ఎమ్మెల్సీగా నియమించినందుకు కలిసి తమ అభినందనలు తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో లావణ్య లక్ష్మి సుకన్య స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాధన పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



హైదరాబాద్, జనవరి 27:శేరిలింగంపల్లి మండలంలోని సాధన ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశాల 6వ వార్షికోత్సవ వేడుకలు శనివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. "పనాష్ – రిథమ్ ఆఫ్ సెన్సెస్" పేరుతో ఈ కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సునంద్ సూరపనేనిగారు, చైర్ పర్సన్ పద్మప్రియ గారు, పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ సాధన సూరపనేని గారు, డైరెక్టర్ ఆపరేషన్ మురళి మోహన్ గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో మొదలు పెట్టారు. చిన్నారుల సాంస్కృతిక నృత్యంతో కార్యక్రమాలు మొదలయ్యాయి.పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి ప్రమీల దుగ్గినేని గారు వార్షిక నివేదికను, విద్యార్థులు సాధించిన విజయాలను వివరించారు.ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, మరియు క్రీడా రంగంలో విజయాలను సాధించిన విద్యార్థులను, అభినందించి, ప్రశంస పత్రాలను అందించారు.యాంత్రిక జీవనంలో పడి మానవుడు జ్ఞానేంద్రియాల ద్వారా ప్రకృతి ప్రసాదించిన అందాలను, రమణీయతను ఆనందించలేక పోతున్నాడు. ప్రకృతి ప్రసాదించిన అనేక విషయాలను విస్మరిస్తున్నాడు. దీనిని ఉద్దేశించి జ్ఞానేంద్రియాల ద్వారా ఎంతటి ఆనందాన్నైనా పొందవచ్చునని, విద్యార్థులు చక్కని వాయిద్యాల ద్వారా, నాటక రూపంలో, నృత్య రూపంలో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి మాధవిలత గారు, అకడమిక్ హెడ్ శ్రీమతి శిరీష గారు, సీనియర్ హెచ్.ఎం. శ్రీమతి వందనగారు, పాఠశాల కోఆర్డినేటర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న ఐదుగురుపై సిటీ పోలీస్ యాక్ట్

ఖమ్మం, జజనవరి 27:(నేటి నిజం ప్రతినిధి): పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రాత్రివేళలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న ఐదుగురుని ఖమ్మం అర్బన్ పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు టౌన్ ఏసీపీ హరికృష్ణ తెలిపారు. శుక్రవారం రాత్రి పోలీస్ పెట్రోలింగ్ లో భాగంగా విధులు నిర్వహిస్తున్న పోలీసులకు నగరంలోని ధంసలపురం బ్రిడ్జి కింద బహిరంగంగా మద్యం సేవిస్తున్న ఐదుగురిపైఖానాపురం హావెలి పోలీస్ స్టేషన్ లో సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు ఖమ్మం టౌన్ ఏసీపీ హరికృష్ణ తెలిపారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధిగా సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని, నగరంలో సిటీ పోలీస్ యాక్ట్ ను ఖచ్చితంగా అమలు చేస్తామని, బహిరంగ మద్యపానం, పబ్లిక్ న్యూసెన్స్, రాష్ డ్రైవింగ్, రాత్రి సమయాల్లో సమయానికి మించిషాపులు తెరవడం, పని లేకున్నా రోడ్లపై రావడం, బర్త్ డేల పేరుతో నడి రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి ప్రజలకు అసౌకర్యం కలిగించేవారిపై ప్రత్యేక దృష్టి సారించి సిటీ పోలీస్ యాక్టు అమలు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. అలాంటి వ్యక్తులకు జరిమానా, జైలు శిక్ష కూడా పడే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రధానంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించిన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు.






Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.
'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.